

సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ అబ్దుల్ హై

## బోధనా అభ్యసన సామగ్రితో సత్ఫలితాలు

### జిల్లా స్థాయి టీఎల్ఎం మేళాలో డీఈవో అబ్దుల్ హై

హనుమకొండ సిటీ, జూన్ 19 : బోధనా అభ్యసన సామగ్రితో విద్యార్థుల్లో గుణాత్మక అభ్యసన సామర్థ్యాలు పెరిగి సత్ఫలితాలు వస్తాయని డీఈవో డాక్టర్ ఎండీ అబ్దుల్ హై అన్నారు. తెలుగు, ఆంగ్లం, ఉర్దూ, గణతం, పరిసరాల విజ్ఞానం లాంటి ఐదు అంశాల్లో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన ఉపాధ్యాయులు 134 ఎగ్జిబిట్లతో సోమవారం బీఈడీ కళాశాలలో జరిగిన జిల్లా టీఎల్ఎం మేళాకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో సామర్థ్యాలను వెలికితీయడానికి ఈ మేళాలు దోహదం చేస్తాయన్నారు. క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ టీఎల్ఎం రూపకల్పన ద్వారా ఉపాధ్యాయులు తమ సృజనాత్మకతను మెరుగుపరుచుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలన్నారు. ప్రతి విభాగంలో రెండు చొప్పున ఉత్తమ ఎగ్జిబిట్లతో పాటు ఒక కన్సొలేషన్‌ను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన ఎగ్జిబిట్లను మంగళవారం అంబేద్కర్‌భవన్‌లో ప్రదర్శించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బీ రాధ, జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ ఎస్ సునీత, ఎంఈవోలు రాంకిషన్‌రాజు, వెంకటేశ్వర్‌రావు, రమాదేవి, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారులు ప్రసాద్, మనోజ్, మహేశ్‌నాయక్, మనోహర్, రాజిరెడ్డి, సోషల్ ఫోరం బాధ్యులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ఆర్టీసీ అధికారులు, సిబ్బంది

## ఆర్టీసీ బస్టాండ్‌లో లాజిస్టిక్ వార్షికోత్సవం

వరంగల్ చౌరస్తా, జూన్ 19: టీఎస్ఆర్టీసీ వస్తు రవాణా కోసం లాజిస్టిక్ విభాగాన్ని ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ బస్టాండ్‌లో వేడుకలు నిర్వహించారు. సోమవారం వరంగల్ బస్టాండ్ లాజిస్టిక్ విభాగం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ఇన్‌చార్జి భానుకిరణ్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మకమైన లాజిస్టిక్ సేవగా ఆర్టీసీకి మంచి గుర్తింపు లభిస్తున్నదన్నారు. తక్కువ సమయంలో వస్తు రవాణా చేస్తున్నందుకు ప్రజాదరణ ఎక్కువ లభిస్తున్నదని అన్నారు. ఆర్టీసీపై ఉన్న నమ్మకాన్ని నిలుపుకోవడానికి ఉద్యోగులు కలిసి కట్టుగా పని చేయాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 53 కేంద్రాల ద్వారా ఈ సేవలను అందించడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది, హమాలీలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల లాజిస్టిక్ ఇన్‌చార్జి వేణుగోపాల్, రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రావణ్, డిపో మార్కెటింగ్ ఆఫీసర్ సతీష్, కౌంటర్ ఇన్‌చార్జులు రవి, సీతయ్య పాల్గొన్నారు.

## వర్షం కోసం కప్పతల్లి ఆటలు

నల్లబెల్లి, జూన్ 19 : మండలంలోని కొండైల్‌పల్లెలో ప్రజలు సోమవారం కప్పతల్లి ఆటలు ఆడారు. గ్రామంలోని యువకులు, చిన్నారులు కప్పను కావడికి మధ్యలో కట్టి వాడలు తిరుగుతూ పాటలు పాడారు. అనంతరం గ్రామంలోని దేవాలయంలో పూజలు చేశారు. అలాగే మహిళలు గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు.



వర్షం కోసం కప్పతల్లి ఆటలు ఆడుతున్న గ్రామస్తులు



చెన్నారావుపేట : కోనాపురంలో మొక్క నాటుతున్న సర్పంచ్ సుజాత, ఉపాధి కూలీలు



కాశీబుగ్గ : మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

# ఘనంగా హరితోత్సవం

- మొక్కలు నాటిన అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు
- గ్రామాల్లో హరితహారంపై అవగాహన ర్యాలీలు

నర్సంపేట రూరల్, జూన్19 : మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం హరితోత్సవం ఘనంగా జరిగాయి. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటి నీళ్లు పోశారు. మహేశ్వరంలో ఎంపీపీ మోతె కళావతి, సర్పంచ్ మాడ్గుల కవిత, కమ్మపల్లిలో జడ్పీటీసీ కోమాండ్ల జయ, ఎంపీటీసీ వల్గుబెల్లి విజయ, సర్పంచ్ వీ రంగారెడ్డి, ఉప సర్పంచ్ మిట్టగడపల తిరుపతి, రామవరంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవన్న, ఇటుకాలపల్లిలో సర్పంచ్ మండల రవీందర్, ఎంపీటీసీ భూక్యా వీరన్న, భోజ్యానాయక్‌తండాలో సర్పంచ్ భూక్యా లలిత, బీఆర్ఎస్ మండల నాయకుడు భూక్యా వీరన్నానాయక్ వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. అదేవిధంగా మిగితా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, కారోబార్లు, వార్డు సభ్యులు గ్రామాల్లో మొక్కలు నాటారు.

### దుగ్గొండిలో..

దుగ్గొండి : మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం హరితదినోత్సవాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు 20 రోజుల పాటు నిర్వహించే దశాబ్ది వేడుకల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో హరిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం గ్రామాల్లో హరిత ర్యాలీ నిర్వహించి జీపీలో సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమలా భద్రయ్య, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో కృష్ణప్రసాద్, ఎంపీవో శ్రీధర్‌గౌడ్, అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలి

గిర్మాజీపేట : మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకొని అందరూ మొక్కలు నాటాలని ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ సీఐ డీ మల్లేశ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం కృష్ణాకాలనీ హైస్కూల్‌లో నిర్వహించిన హరితదినోత్సవ కార్యక్రమంలో పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం గంప అశోక్ కుమార్, ఎస్సై నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పర్యావరణాన్ని పరిరక్షించాలి

చెన్నారావుపేట : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నెక్కొండ సీఐ హతిరాం అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో సీఐ హతిరాం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మానవ జాతిని కాపాడేది మొక్కలే అని అన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామాల్లో హరిత దినోత్సవ ర్యాలీలు తీశారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎంపీఓ శ్రీధర్ రాజు, ప్రత్యేక అధికారి, కోనాపురంలో సర్పంచ్ ఉపాధి హామీ కూలీలతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఎస్సై లక్ష్మణమూర్తి, హెడ్ కానిస్టేబుల్ స్వామి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### హరితహారంతో పర్యావరణ పరిరక్షణ

నల్లబెల్లి : హరితహారంతో పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో విజయ్‌కుమార్ కోరారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన అన్ని పల్లె ప్రకృతి వనాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రుద్రగూడెం గ్రామంలోని పల్లెప్రకృతి వనంలో ఏర్పాటు చేసిన హరితోత్సవంలో ఎంపీడీవో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ గందె శీలతా శ్రీనివాస్, ఎంపీవో కూచన ప్రకాశ్, సర్పంచ్ మల్లాడి కవిత, ఉప సర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ , అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### కాశీబుగ్గలో..

కాశీబుగ్గ : 18వ డివిజన్‌లోని క్రిస్టియన్ కాలనీ పార్క్‌లో సోమవారం మొక్కలు నాటారు. గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషాలు కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హరితాహారంపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అలాగే రిసోర్స్ పర్సన్‌లకు (ఆర్పీ) వివిధ రకాల పండ్లు పూల మొక్కలను పంపిణీ చేశారు. డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం, కార్పొరేటర్లు సురేష్‌జోషి, బస్వరాజ్ కుమారస్వామి, బాబు, సీహెచ్ శ్రీనివాసరావు, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేశ్, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

### మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో..

పోచమ్మమైదాన్ : వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో సోమవారం హరితోత్సవం నిర్వహించారు. పీఎస్ ఆవరణలో మొక్కలను నాటారు. సివిల్, ట్రాఫిక్, క్రైమ్ పోలీస్ విభాగాల సమీపంలో ఏసీపీ బోనాల కిషన్ మొక్కలను నాటారు. కార్యక్రమంలో సీఐలు ఎన్ వెంకటేశ్వర్లు, జీ బాబులాల్, ఎస్సైలు సాయి ప్రసన్న, నవీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గిర్మాజీపేట : మొక్క నాటుతున్న సీఐ మల్లేశ్



నర్సంపేట రూరల్ : కమ్మపల్లిలో..

## అనుమతి తీసుకోవాలి

దుగ్గొండి, జూన్19 : అనుమతులు లేకుండా వెలిసిన లేఔట్ల వద్ద సోమవారం జీపీ సిబ్బంది ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో ఇటీవల పొలాలను చదును చేసి ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం లేకుండా ప్లాట్లను విక్రయించొద్దని సర్పంచ్ పెండ్యాల మమతారాజు జీపీ సిబ్బందితో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు.

## బియ్యం అందజేత

నర్సంపేట రూరల్, జూన్19: మండలంలోని కమ్మపల్లి గ్రామంలో ఇటీవల తాపీమేస్త్రీ అల్లె మధు అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందజేశారు. సర్పంచ్ వీ రంగారెడ్డి, ఎంపీటీసీ వీ విజయ, ఉప సర్పంచ్ మిట్టగడపల తిరుపతి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎం మల్లయ్య, చిలువేరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్‌కు సన్మానం

నల్లబెల్లి, జూన్ 19 : గారమాల అభివృద్ధిలో మల్టీపర్పస్ వర్కర్ల కృషి ఎనలేనిదని సర్పంచ్ గూబ తిరుపతమ్మ అన్నారు. మండలంలోని కొండాపూర్ పంచాయతీకి చెందిన మల్టీపర్పస్ వర్కర్ పెండ్యాల సరోజనను రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ అవార్డు అందుకుంది. సర్పంచ్ తిరుపతమ్మ సరోజనను సన్మానించారు. కార్యదర్శి రజిత, మహిళలు పాల్గొన్నారు.

## జేఈఈ లో విద్యార్థి ప్రతిభ

వరంగల్ చౌరస్తా, జూన్ 19 : జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌లో 27వ డివిజన్ యాకుబ్‌పుర గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో ఏ బాబు 1383 ర్యాంకు సాధించాడు. కే సురేశ్ ప్రిపరేటరీ విభాగంలో అర్హత సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థులను డీఎస్ వెంకన్న, ఉపాధ్యాయులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఏర్పాట్లు

పోచమ్మమైదాన్, జూన్ 19: వరంగల్ దేశాయిపేట రోడ్డులోని ఒయాసిస్ పాఠశాల ఆవరణలో ఈ నెల 20 నుంచి జరుగు రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వరంగల్ జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి క్రీడాకారులు రానున్నారు. ఈ నేపథ్యంలో జూడో పోటీల నిర్వహణను ఒయాసిస్ విద్యా సంస్థల అధినేత జేఎస్ పరంజ్యోతి, అసోసియేషన్ కార్యదర్శి కైలాసం యాదవ్‌లు సోమవారం పరిశీలించారు. ప్రారంభోత్సవానికి తెలంగాణ శాసనమండలి డిప్యూటీ , రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షుడు బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు, జూడో అసోసియేషన్ ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు కర్నాటక రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

## ఏబీఎస్‌బీ వార్షికోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

పోచమ్మమైదాన్, జూన్ 19: అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్‌బీ) 73వ వార్షికోత్సవం సందర్భంగా పోచమ్మమైదాన్ సెంటర్‌లో పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సందీప్, భరత్ రాకేశ్, వేణు, సుమన్ పాల్గొన్నారు.